సి.సి.పి.ఎస్. మద్దతుదారుల కేంద్రం నుండి

Process Safety Beacon


http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

**Messages for Manufacturing Personnel**

**Sponsored by CCPS Supporters**

## దుర్ఘటనల నుండి తొలిపాఠాలు


ఆగష్టు 2010



సముద్రగర్భంలో సంభవించిన అగ్నిప్రమాదం



అంతరిక్షం నుంచి చమురు వర్షం మే 24, 2010




చమురు భావి పైభాగము నుంచి ఎగచిమ్మిన చమురు

ఏప్రిల్ 20, 2010 తేదిన గల్ఫ్ ఆఫ్ మెక్సికో, లూసియానా సముద్రతీరంలో, సముద్ర గర్భంలో త్రవ్వకాలు నిర్వహిస్తున్న "చమురు రిగ్"పై విస్ఫోటనము సంభవించి 11 మంది పనివారు మరణించగా, 17 మంది పనివారికి గాయాలైనాయి. దాదాపు 36 గంటల తరువాత ఈ చమురు రిగ్ మునిగిపోయింది. రిగ్ నుండి వెలువబడిన ఈ చమురు సంఘటన అమెరికా చరిత్రలో ముందెన్నడూ, జరగనది. యావత్తు ప్రపంచం ఈ సంఘటనకు ఆశ్చర్యానికి గురైంది. ఈ "బికాన్" రాస్తున్న సమయానికి కూడా ఆ బావిలోంచి చమురు పైకి ఎగజిమ్ముతూనే ఉంది. ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను ఇప్పుడే అంచనా వేయలేము. భవిష్యత్తులోని కొన్ని పరిశోధనల అనంతరం మాత్రమే ఈ పరిస్థితికి దారితీసిన విషయాల గురించి తెలుసుకోగలుగుతాము. అయినప్పటికీ ఈ విషయమై మనం సమగ్ర దృష్టితో ఆలోచించి మన కర్మాగారాలలో ఇటువంటి పరిస్థితులకు దారితీయు ప్రమాదాలను అరికట్టడానికిది సరి అయిన సమయం. అత్యవసర పరిస్థితి నివారణ చర్యలు, పరికరాలు, తరుచుగా వాడకంలోకి తీసుకురారు. అత్యవసర పరిస్థితులు అరుదుగా జరిగే సంఘటనలు. అయితే అవి సంభవిస్తాయి. అందుకు మనం అప్రమత్తంగా జాగరూకతతో ఉండాలి. అందుకే మనం ప్రమాదానికి ముందు వచ్చే సంకేతాలను తెలుసుకోగలగాలి! మీ కర్మాగారంలో ప్రమాదాలను నివారించే పరికరాలను వాడుకకు అనుగుణంగా ఉండేలా చూసుకోండి! అత్యసవర పరిస్థితికి సంబంధించిన పాఠాలను తరచుగా అభ్యసించండి.

## మీరు ఏమి చేయాలి?

- మీ కర్మాగారంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి గురించి గుర్తెరగండి!
- ప్రమాదానికి దారి తీసే సూచనలను గుర్తుపట్టడం నేర్చుకోండి. చిన్న చిన్న ప్రమాదాల నుండి – సూచనలను గ్రహించండి.
- ప్రమాదపు సంఘటనలో మీరు ఏవిధంగా వ్యవహరించి దానిని నివారించాలి / తెలుసుకోండి!
- ప్రమాదాలను నివారించే యంత్ర పరికరాలను సక్రమంగా ఉండేలా సంబంధిత నిర్వహణాధికారులను కోరండి!
- ప్రమాదాలను నివారించే పద్ధతుల గురించి, మీరు క్షుణ్ణంగా తెలుసుకొని ఉండండి
- ప్రమాదం సంభవించినపుడు – మిమ్మల్ని, మీతోపాటుగా సహచరులను ఎలా రక్షించాలో తెలుసుకోండి! నష్టాన్ని ఎలా నివారించేలా చేయాలో తెలుసుకోండి!
- తరచుగా "అత్యవసర డ్రిల్" నిర్వహించి, అత్యవసర పరిస్థితి సంభవించినపుడు – సమర్థవంతంగా వ్యవహరించే సామర్థ్యాన్ని పెంచుకోండి.

**మీ కర్మాగారంలో అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే సామర్థ్యం మీకు ఉందా?**

AIChE © 2010. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

**The Beacon is usually available in Afrikaans, Arabic, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Hungarian, Indonesian, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Russian, Spanish, Swedish, Tamil, Thai, Telugu, Turkish, Urdu, and Vietnamese.**